తహాశీల్దార్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విశేష సేవలు అందించినందుకు ఆత్రేయపురం తహాశీల్దార్ మద్దినేని వెంకట రామయ్యకి కలెక్టర్ హిమాన్షుశుక్లా చేతుల మీదుగా శుక్రవారం అమలా పురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ అవార్డు అందుకున్నారు. ఆయనను శాసన సభ్యులు బండారు సత్యానందరావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), కరటూరి నర సింహారావు వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్, కాయల జగన్నాథం సర్పంచ్, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబా తదితరులు అభినందించారు.

భావితరాలకు ప్రేరణగా పవన్ రాజకీయ ప్రయాణం

- రాజమండ్రి సిటీ జనసేన పార్టీ ఇంఛార్జ్ అనుశ్రీ సత్యనారాయణ

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ప్రజలకు మంచి చేయాలనే జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ సంకల్ప బలమే నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్థాయికి తీసుకు వెళ్లిందని ఆ పార్టీ రాజమండ్రి నగర ఇంచార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ కొనియాడారు. నేడు పిఠాపురం శాసనసభ్యులుగా, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ లో ఆయన చేసిన ప్రసంగం నేటి తరం రాజకీయ నాయకులకు దిశానిర్దేశం చేయడం మాత్రమే కాకుండా ప్రజా సమస్యలపై మంచి వాతావరణంలో చర్చలు జరుగుతాయనే భరోసాను కల్పించాయన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు తన కష్టార్జితంతో ఆర్థికంగా అండగా నిలబడ్డారన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల కోసం భీమా పథకాన్ని ప్రవేశపెట్టి బాధ్యత చాటుకు న్నారని తెలిపారు. కచ్చితంగా భవిష్యత్తు రాజకీయాలపై పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేసి భావితరాలకు ప్రేరణగా నిలిచే రాజకీయాలను చేస్తారని అనుశ్రీ ఆశాభావం వ్యక్తం చేశారు.

బీసీలకు అండ తెలుగుదేశం పార్టీ

బీసీ యువ నాయకులు కోళ్ల సురేష్ బాబు

విశాలాంధ్ర - మామిడికుదురు : టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని, బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అని నగరం గ్రామానికి చెందిన బీసీ యువ నాయకులు, వార్డు సభ్యులు కోళ్ల సురేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదని వారు టీడీపీకి బ్యాక్ బోన్ వంటి వారని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో బీసీలకు అండదండగా నిలిచింది బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమే అని చట్టసభల్లోకి బీసీలను పంపించిన చంద్రబాబుకి బీసీలు అంతా ఋణపడి ఉంటారన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కీలకమైన మంత్రి పదవీ శెట్టిబలిజ యువ నాయకుడైన వాసంశెట్టి సుభాస్‌కి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం, యాభై ఏళ్లకి పెన్షన్ సదుపాయం, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, బీసీల ఆర్థికాభివృద్ధి, ఉపాధి ప్రోత్సాహకాలు పునరుద్ధరణ, మద్యం షాపుల్లో గీత కార్మికులకు 10 శాతం కేటాయింపు తదితర హామీలు అన్ని బీసీల సంక్షేమానికి పెద్దపీట వేయడమే అని సురేష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి చేయడానికి తొలి అసెంబ్లీ సమావేశంలో ప్రమాణం చేసిన శాసనసభాపతి అధ్యక్షులు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి సహచర శాసనసభ్యులకు కోళ్ల సురేష్ బాబు అభినందనలు తెలియజేశారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెదపూడి : అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి వెలగలపూడి సచివాలయంలో శనివారం జలవనరుల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిమ్మల రామానాయుడుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి స్టేట్ మీడియా ఇంచార్జ్, గుంటూరు జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం, మడకశిర, తణుకు ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, ఆరిమిల్లి రాధాకృష్ణ ఉన్నారు.

ముమ్మరంగా చెత్త తొలగింపు పనులు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామం పంచాయతీ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ ఆధ్వర్యంలో చెత్త తొల గింపు పనులు ముమ్మరంగా చేపట్టారు. సుమారు 13వేలు జనాభాఉన్న కోరుమిల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చెత్తను పారిశుధ్య సిబ్బంది ట్రాక్టర్ల పై తరలించి, గోదావరి గట్టు పై డంప్ చేస్తున్నారు. గోదావరి నదికి వరదలు సంభవించినప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలతో కూడిన చెత్త గోదావరీ నదిలో కొట్టుకుని పోయి సముద్రంలో కలసి పర్యావరణంకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఒకోసారి చెత్తకు నిప్పు పెట్టుట ద్వారా పొగ వ్యాపించి జొన్నాడ యానాం రహదారి పై వెళ్ళే ప్రయాణికులుకి ఉక్కిరి బిక్కిరి అవ్వుతుంది. 2019కి ముందు తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించ తలపెట్టిన చెత్త నుండి సంపద సృష్టి నిర్మాణం, అనంతరం వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వనిర్లక్షం వలన అసంపూర్తి గా మిగిలింది. గ్రామంలో చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా విభజించి చెత్త నుండి సంపద కేంద్రానికి తరలించాలని సర్పంచ్ ప్రభుత్వాన్ని కోరారు. పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే జనసేన అధ్యక్షుడు, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ ఆచంట సత్య నారాయణ మీడియాకు తెలిపారు. ఎంపీడీవో కొండలరావు, కార్యదర్శి కామేశ్వరరావు, పంచాయతీ సభ్యుడు వెలుగుబంటి ఏసుదాసు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కొవ్వూరు. : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జూన్ 29వ తేదీన కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి శ్రీయన్ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన సివిల్ , క్రిమినల్ కేసులు, వాహన ప్రమాద కేసులు చెక్ బౌన్స్ కేసులు బీసన్ల్ బకాయి కేసులు ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవ కాశాన్ని ఉప యోగించుకొని సమయాన్ని, డబ్బుని ఆదా చేసుకోవాలని తెలియజేశారు

కాపుల పరువు తీయొద్దు ...

విశాలాంధ్ర - అమలాపురం : ఇటీవలే ముద్రగడ పద్మనాభరెడ్డిగా పేరు మారిన పద్మనాభం తన వికృత చేష్టలతో కాపుల పరువు తీయవద్దని రాష్ట్ర కాపు యువత నాయకుడు త్సవటపల్లి నాగ భూషణం హితవు పలికారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్‌ని సినిమాలూ మానేయ్యాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి పోరాడాలని అడిగే అర్హత మీకు లేదని మీ కూతురే మీకు వ్యతిరేకంగా మారి విమ ర్శలు చేసిందంటే మీరు జగన్ మాయలో పడి ఏ స్థాయికి దిగజరిపోయారో అర్థం అవుతుందా అని నాగ భూషణం అన్నారు. మీ నుండి సలహాలు సూచనలు తీసు కునే పరిస్థితిలో ఏ కాపు యువకుడు లేరని మీరు గ్రహించాలని అన్నారు. మిమ్మల్ని రెడ్డిగా పేరు అర్చుకోమని ఏ కాపు కొరలేదన్నారు. మారాల్సింది పెరు కాదని బుద్ధి మరాలన్నారు. మీరు ఎన్నికల్లో ఓడి పోతే మీరే అని పేరు రెడ్డిగా చేసుకున్నది మీరన్నారు. ఇప్పటికైనా మీరు మారండని నాగభూసనం కోరారు. లేకుంటే భవిసత్తు తరాలు మిమ్మల్ని క్షమించవని ఆయన హితవుపలికారు.

ఆశలు నిరాశలాయే

- కౌలు రైతులకు నిలిచిన ధాన్యం చెల్లింపులు
- తెచ్చిన రుణాలకు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి
- రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు నిలిపివేయాలి
- పంటకు పెట్టుబడి పెట్టుకోలేని పరిస్థితిలో అన్నదాతలు

విశాలాంధ్ర - ఆలమూరు : ప్రభుత్వ నిబంధనలతో ధాన్యం విక్రయాలకు ఆపసోపాలు పడిన రైతులకు ఇప్పుడు బిల్లులు అందక పోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఆలమూరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా ఏప్రిల్ మొదటివారం నుంచే అధికారులు ధాన్యం కొను గోలు ప్రారంభించి కొన్ని వేల మెట్రిక్ టన్నులు సేకరించారు. దీనికి సంబంధించి రైతు లకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయితే కేవలం కొంతమంది రైతులకు మాత్రమే ఖాతాల్లో జమ చేశారు. ఇంకా మండల వ్యాప్తంగా కొన్ని కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. తమ ఖాతాల్లో నగదు జమ కాకపోవడంతో రాబోయే పంటలకు పెట్టుబడులు ఎలా ఏర్పాటు చేసుకోవాలని మండలంలోని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా దాల్వ పెట్టు బడులకు దళా రీలు నుండి అధిక మొత్తంలో వడ్డీలకు రుణాలను తెచ్చుకుని కోత మిషన్ యంత్రా లకు, కూలీలకు చెల్లించామని, వారికి వడ్డీలు చెల్లించడంతో దిగుబడి ద్వారా వచ్చే లాభాలను నష్టపోతున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఆన్లైన్ పద్ధతులలో ధాన్యం సేకరించడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ధాన్యాన్ని ప్రభుత్వం వారు గుర్తించిన రైస్ మిల్లు వద్దకు తరలించడంతో రైస్‌మిల్ యాజమాన్యం తేమ శాతం, నూకలు శాతం వంటి వ్యత్యాసాలను చూపించి కనీస మద్దతుధర లభించేందుకు ఆన్లైన్లో నమోదు చేయాలంటే క్వింటాకు 5 కేజీల నుండి 8 కేజీల వరకు కటింగ్ పద్ధతులను నిర్వహించి లాభాలు పొందుతున్నారన్నారు. ఆర్‌బీకే మొదలుకొని సివిల్ సప్లయ్ యంత్రాంగం వరకు సాంకేతిక సమస్యలతో బిల్లుల చెల్లింపు ఆలస్యమవుతోందని రైతులు వాపోతున్నారు. ఆర్‌బీకేల పరిధిలో సాంకేతిక సిబ్బంది రైతుల పేరిట ఎఫ్‌టీవోలు జనరేట్ చేసినా చెల్లింపులు ప్రక్రియ నత్తనడకన సాగుతుందని ఒకవేళ డబ్బులు రైతుల ఖాతాల్లో జమైనా కొన్ని బ్యాంకులు రోజుకి రూ.30వేలు మాత్రమే విత్‌డ్రా చేసుకోవాలనే షరతులతో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించే పద్ధతిని నిలిపివేసి ఆఫ్లైన్ పద్ధతులలో కనీసం మద్దతు ధర లభించే విధం గా అమ్ముకునే ఏర్పాట్లు చేసి, అమ్ముకున్న ధాన్యా నికి త్వరగా రుసుమును చెల్లించాలని పలువురు రైతులు కోరారు.

సమస్యల పరిష్కారం కోసమే 'మీకోసం'

- ప్రతి సోమవారం అర్జీలు స్వీకరణ
- అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవి లత

విశాలాంధ్ర - రాజానగరం : ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలకు వేదికలుగా మీకోసం అనే నూతన కార్యక్రమాన్ని ఈ నెల 24 నుండి ప్రతిష్టాత్మకం గా ప్రారంభిస్తున్నట్లు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవి లత పేర్కొన్నారు. స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన స్థానంలో మీకోసం అర్జిల స్వీకరణ జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అర్జీలు ఆయా అధికారులు స్వీకరిస్తారని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చేశామని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రి యను" పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు చెప్పారు. దీని ద్వారా అర్జిదారులు తమ సమస్యలను ముఖ్యమంత్రి కార్యాలయానికి నేరుగా తెలిపేం దుకు అనుమతిస్తుందని, పౌరులు 1902 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చున్నారు. మీ కోసం లో వ్యక్తిగత లేదా గృహ-స్థాయి ఫిర్యాదులను నమోదు చేయడం, ఫిర్యాదు యొక్క స్థితి గతులు తెలుసు కోవడం, ప్రభుత్వ సేవలు, పథకాల వివ రాలు గురించి ఆరా తీసే అంశాలను పోర్టల్‌లో అనుసంధానం చేయనున్నట్లు చెప్పారు.

మీ కోసం కార్యాలయాలు ఇవే :

తమ సమస్యలు విన్నవించేందుకు జిల్లా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ కార్యాలయం, డివిజన్, మున్సిపల్, మండలస్థాయిలో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధితశాఖల అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు ప్రతిఒక్కరు తప్పనిసరిగా హాజరుకావాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న మీకోసం కార్యక్రమాన్ని ప్రజలు, అర్జిదారులు సూచించిన సమయంలో సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు.

హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ పట్టణం బాలాజీ చెరువు సెంటర్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ నివాస్, సాంఘిక సంక్షేమం, ఏపీఈ డబ్ల్యూఐడీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, సంక్షేమ, మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ) ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ అభివృద్ధి, నిర్మాణ పనులు నిమిత్తం ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశామన్నారు. అదనంగా నిర్మిస్తున్న గదులు ప్రస్తుతం అవసరం ఉన్న నేపథ్యంలో బిల్లులు వెంటనే సమర్పించి పనులు వేగవంతం చేయాలన్నారు. తొలుత విద్యార్థులు భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలతో ఒక బ్లాక్‌ను సిద్ధం చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు వసతి కల్పించేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ జేడీ డీవి రామణమూర్తి, ఏపీఈడబ్ల్యుఐడీసీ డీఈ వెంకట రాజు, ఏఈ రామారావు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం

విశాలాంధ్ర - సీతా నగరం: అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం అని జడ్పీటీసీ చలమల వెంకట లక్ష్మి అన్నారు. మండలంలోని పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో మూడు రోజుల క్రితం టీడీపీ నాయకుడు రూ.50 లక్షలు అవినీతి జరిగిం దని ఆరోపణలు చేశారు. దీనిపై శనివారం అదే గ్రామ సచివాలయం వద్ద వైసిపి ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, జడ్పిటిసి వెంకటలక్ష్మి, సర్పంచ్ సరిపల్లి అనూరాధ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోత్స్న మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దళితులు సర్పంచ్ లుగా ఉన్న పంచాయతీలను లక్ష్యంగా చేసుకొని లక్షల్లో అవినీతి జరిగింది అని ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదు అని అన్నారు. టీడీపీ నాయకులు సర్పంచ్ లుగా చేసిన పంచాయితీలలో అసలు వైసిపి ప్రభు త్వంలో నిధులు లేవని అవేదన వ్యక్తం చేసిన మీరు ఈ రోజు పంచాయి తీల్లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. మీకు అధికారం వచ్చింది కదా అని ఆరోపణలు చేస్తే సహించేది లేదని చేతనైతే ప్రజలకు మంచి చేయండి అని హితవు పలికారు. అలాగే జడ్పిటిసి మాట్లాడుతూ పురుషోత్తపట్నం పంచాయితీలో అవినీతి పై మేము ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం అని అన్నారు. అవినీతి జరిగింది అని నిరూపిస్తే రాజకీయ సన్యసానికి సిద్ధం అని నిరూపించ లేకపోతే మీరు మరొక్క సారి పంచా యలోకి అడుగు పెట్టకూడదు అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అంబటి రమణ, అంబటి రాజు, కాంద్రు శ్రీను, ఎంపీటీసీ ఎసమ్మ, నంది రాజు, శ్రీను, అరవాలు పాల్గొన్నారు.

24న ప్రజా ఫిర్యాదుల పరిష్కారం



విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 9:30కు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ జే వెంకటరావు తెలిపారు. పదిన్నర గంటల వరకు కార్పొరే షన్ కార్యాలయ ఫోన్ నెంబర్ 0884-2357800కు సమస్యలు తెలియజే యవచ్చునన్నారు. అలాగే 10:30 నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం కాకినాడ నగర పాలక సంస్థ మీటింగ్ హాల్‌లో నేరుగా వినతులు స్వీకరిస్తామన్నారు. డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు విచ్చేసి ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చునని కమిష నర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

అక్రమ మట్టి త్రవ్వకాలు... జెసిబి, ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామ శివారు కొండ తిమ్మాపురం గ్రామంలో బూరుగు సోమయమ్మకు చెందిన సర్వే నెంబర్ 170/4లో ఉన్న ఒక ఎకరం 8 సెంట్ల కొండపోడు భూమిలో ఉన్న ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో లింగంపర్తి గ్రామానికి చెందిన వీఆర్వోలు ఎం సిద్ధార్థ, ఈ భారతీలు శుక్రవారం సాయంత్రం దాడి చేసి ఒక జెసిబిని మరో మట్టి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని ఏలేశ్వరం తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఫోన్ ద్వారా అందిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు వీఆర్వోలు ఈ దాడులు చేశారు. ఏలేశ్వరం తహసిల్దార్ వై రంగారావు ఆదేశాల మేరకు చెక్క సతీష్ తండ్రి చెక్కా రాజుకి చెందిన జెసిబిని అలాగే ఒక ట్రాక్టర్ను ఈ దాడిలో స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి జెసిబిను ట్రాక్టర్‌ని ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌కి తరలించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

250 లీటర్లు సారా, ట్రక్ ఆటో స్వాధీనం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ఎస్ఈబి అడిషనల్ ఎస్పీ కే శ్రీలక్ష్మి ఆదేశాల ప్రకారం ప్రత్తిపాడు ఎస్ఈబి సర్కిల్ స్టేషన్ పరిధిలోగల శంఖవరం మండలం మాసంపల్లి గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించగా ఏపి05 టిఎక్స్ 5155 టాటా జిప్ ట్రక్కు ఆటో పై 250 లీటర్ల నాటు సారాయిని తరలిస్తున్న రౌతులపూడి మండలం పల్లపు చామవారం గ్రామానికి చెందిన గోరకపూడి సురేష్ అను వ్యక్తిని అరెస్టు చేసి అలాగే ఈ నాటు సారాయి యజమాని అయినా వెలుగుల శ్రీను మాసంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్ఇబి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ చిరంజీవి తెలిపారు. అలాగే స్థానిక ప్రగతి, నైపుణ్య కాలేజీల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి సబ్ ఇన్స్పెక్టర్ ఎం ఆశాలత, హెడ్ కానిస్టేబుల్స్ ఎల్ కృష్ణార్జునరావు, కానిస్టేబుల్స్ వీరభద్రరావు, దొరబాబు, రాజు, సలాం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

విశాలాంధ్ర- తాళ్లపూడి : మండల కేంద్రమైన తాళ్లపూడిలో యువకుడు ఫ్యాన్‌కి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆచంట వీరన్న స్వామి (26) అనే యువకుడు దివాన్ చెరువు నుండి వచ్చి తాళ్లపూడి హెూటల్‌లో మాస్టర్‌గా పని చేస్తున్నాడు. మృతుడికి వేగేశ్వరరపురంలో బంధువులు వున్నారు. కాగా బంధువులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం కొవ్వూరు తరలించినట్లు ఎస్సై శ్యామ్ సుందర్ తెలిపారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ఘనంగా కంటమణి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - కొవ్వూరు : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ స్వగృహంలో కేక్ కట్ చేశారు . అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అన్నా కటీన్ వద్ద ఉచిత అన్నదానం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి. మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని కలగర రంగారావులతోపటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో.. జనసేన పార్టీ ఆధ్వర్యంలో రామకృష్ణ పుట్టినరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ జనసేన అధ్యక్షులు దేగల రాము, నాయకులు గంగు మల్ల స్వామి, వర్రె బాబి, ఆంజనేయులు పాల్గొన్నారు

ధరల నియంత్రణకు అధికారుల చర్యలు చేపట్టాలి

-జేసీ ఎస్ రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినియోగదారుల ప్రయోజనం నిమిత్తం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో ధరల పర్యవేక్షణ కమిటితో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతూ ఉండడంతో వెంటనే ధరలు తగ్గుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతు బజారులో నిర్దేశించిన ధరలు కంటే అధికంగా ఎవరైనా అమ్మకాలు జరిపితే తక్షణమే వారి అనుమతులు రద్దు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జేసీ రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి కెఆర్ఆర్ నాగేశ్వరరావు, పౌర సరఫరాల మేనేజర్ ఎం బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎంవీ ప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు, కాకినాడ నగరంలోని రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు, హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాకినాడ వ్యాపారుల ప్రతినిధులు, ఎడిబుల్ ఆయిల్స్ మర్చంట్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీష కుమార్, కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో. జిల్లా అధికారి కె శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు శనివారం కాకినాడ సౌత్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం ప్రాంతంలో గల శాంతి నికేతన్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థిని, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి, మాదకద్రవ్యాలతో పట్టుబడితే చట్టరిత్యా తీసుకునే కఠిన చర్యలు గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన సదరు విషయాన్ని స్థానిక పోలీసులకు గానీ, సెబ్ అధికారులకు గానీ తెలియచేయవలసినదిగా వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ సీతారాం, కాకినాడ సౌత్ సెబ్ సిఐ ఆర్‌జె సతీష్ బాబు, సెబ్ ఎస్సై ఐఎన్ఎస్ బాలాజీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.5వేల విరాళం

విశాలాంధ్ర - కరప : కరపమండలం గురజనాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌కు స్థానిక ఆయుష్ వైద్య శాల డా మోహన్ బాబు ప్రధాన ఉపాధ్యాయుడు ఏ సాయి మోహన్ క్రీడా సామాగ్రి నిమిత్తం రూ.5000లు విరాళం అందించారు. యోగా దినోత్సవం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం పాఠశాలలో అవసరతలు తీర్చుకోవడానికి లేదా అవసరమైన క్రీడా సామాగ్రి నిమిత్తం డాక్టర్ మోహన్ బాబు ఐదు వేలు విరాళం అందించారు. ఆయుష్ వైద్య సిబ్బంది, ఇతర యోగా నిపుణులు పెంకె లోవరాజు, బాబూజి, క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో వివిధ ఆసనాలు, ధ్యానం, యోగా ప్రాముఖ్యత వివరించారు. మోహన్ బాబు హెచ్‌ఎం సాయి మోహన్, ఇతర ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు అని పలువురు తెలిపారు. త్వరలో పాఠశాలకు టేబుల్ టెన్నిస్ బోర్డు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తానని డాక్టర్ తెలిపారు.

కుండీలో డ్రాగన్ ఫ్రూట్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మార్కెట్లో డ్రాగన్ ఫ్రూట్ ధర చాలా ఖరీదైనప్పటికీ, దాని నుండి లభించే పోషకాలు కూడా ఆ స్థాయిలోనే ఉంటాయి. ప్రోటీన్, క్యాలరీలు, ఐరన్ కంటెంట్, విటమిన్ సి, విటమిన్ ఈ, మెగ్నీషియం, క్యాల్షి యం వగైరా ఈ డ్రాగన్ ఫ్రూట్‌లో ఉంటాయి. అందుకే మార్కెట్లో దీని రేటు మిగిలిన పండ్ల కన్నా ఒక ఎంత ఎక్కువే. డెంగ్యూ ప్రభలే సమయంలో డ్రాగన్ ఫ్రూట్ గిరాకీ తారాస్థాయికి చేరిన రోజులు మనం గుర్తు చేసుకోవచ్చు. దీని ఉపయోగాలు దృష్టిలో పెట్టుకుని డ్రాగన్ ఫ్రూట్ పండించేందుకు రైతులు ముందుకు వచ్చారు. డ్రాగన్ ఫ్రూట్ పంట పరిసరాలు అణువుగా ఉంటేనే ఆశించిన విధంగా ఉంటుంది.

ఇక అసలు విషయానికి వస్తే, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో సిఆర్పిగా విధులు నిర్వహిస్తున్న ఎలిపే రాంజీ ప్రసాద్ ఇంటి డాబా మీద కుండీలో డ్రాగన్ ఫ్రూట్‌ని పండించి, సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చుని నిరూపిం చారు. కుండీలో పండిన డ్రాగన్ ఫ్రూ ట్‌ను చూసి, ఉపయోగపడే మొక్క లను పెంచుకోవడం ద్వారా ప్రకృతితో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ఆయన సందేశం ఇచ్చారు.

IN THE HONOURABLE COURT OF THE IInd ADDL. DISTRICT JUDGE AT AMALAPURAM
A.S. 21 /2022

Between;
Balla Kasturi Bai ..... Appellant
And
Kolanuvada Venkata Satyanarayana Raju...
Balla Finny Pradeep ... Respondents

NOTICE

To
1. **Kolanuvada Venkata Satyanarayana Raju** S/o Supra Raju, R/at Gudimula Sakhinetipalli Mandal, East Godawari Dist. A.P.
2. **Balla Finny Pradeep**, S/o Late Raja Vijaya prasad R/at Ballapeta, Sakhinetipalli Mandal, East Godawari Dist. A.P.

Please take notice that the appellant filed the above case against you. The same was Posted to **02-07-2024** for your appearence. You are here by directed to receive Notice and appear before the Honorable court either in person or through your counsel duly instructed by you on **02-07-2024.** at **10.30** a.m. to answer all material questions failing which, the matter will be heard and determined in your absence. Set an exparty as per Law.
By order of the Honourable Court

M. Ravi Kumar
Advocate, Visakhapatnam
Cell : **9885128845**

విద్యతోనే ఉన్నత స్థానం

విశాలాంధ్ర - వీరవాసరం: విద్యార్థులందరూ మంచి ఉతీర్ణతతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానంలో ఉండాలని సర్పంచ్ గెద్దం భారతి తెలిపారు. మండలంలోని రాయకుదురు కవురు వారి వీధి ఎంపిపిఎస్ పాఠశాల 1వ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసంను నిర్వహించారు. అలాగే గ్రామానికి చెందిన దాతలు శ్రీమతి మరెళ్ళ జయలక్ష్మి ఆనందం బాలాజీ,దేవిరెడ్డి పుల్లారావు, సూర్య వెంకటేశ్వరరావుల ఆర్థిక సహకారంతో 1, 2వ తరగతి విద్యార్థులందరికి విద్యాసామాగ్రితోపాటు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు అద్దాల రాము, ఎంపిటిసి కడలి నెహ్రూ, వార్డు మెంబర్ మొఖమట్ల దుర్గాప్రసాద్, గెద్దం భాస్కరరావు, కవురు శ్రీనివాస్, కాంప్లెక్స్ చైర్మన్ కె.శ్రీనివాస్, ప్రథానోపాధ్యాయులు దేవిరెడ్డి పుల్లారావు, సహోపాధ్యాయిని శ్రీమతి మరెళ్ళ జయలక్ష్మి, పిఎంసీ చైర్మన్ సిహెచ్.కనక పరమేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యోగాతో శారీరక ఆరోగ్యం

విశాలాంధ్ర - వీరవాసరం : యోగా ప్రతిరోజు అభ్యాసం చేయడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని వీరవాసరం, రాయకుదురు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాస్, కె.శ్రీనివాస్ లు సంయుక్తంగా తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఆయా పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు శ్రీ కానుకొలను శ్రీనివాసరావు యోగా వల్ల పరస్పర అవగాహన పెంపొందుతుందని తెలిపి దాని ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియచేశారు. అనంతరం ఉపాధ్యాయులు తులసీ ప్రదీప్ విద్యార్థులందరితో సూర్య నమస్కారాలతో వివిధ ఆసనాలు చేయించారు. కార్యక్రమంలో జిల్లా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ కో-ఆర్డినేటర్ కె.వి.డి.ప్రసాద్ ధ్యానం చేయడంవల్ల కలిగే లాభాలు తెలిపి అందరితో శ్వాస మీద ధ్యాస ధ్యాన సాధన చేయించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - వీరవాసరం: స్థానిక మద్దాల రామకృష్ణమ్మ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా వారి 15వ వార్షిక మహోత్సవాల వేడుకలు ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధుని ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో పూజారి వంశీచే స్వామివారికి తెల్లవారుజాము నుండీ ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారి మధ్యాహ్న హారతి కార్యక్రమం అత్యంత నయనానందకరంగా జరిగింది. అనంతరం సాయంత్రం 5గంటల నుండి బాబా వారి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవానికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి బాబా వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సాయినామ సంకీర్తనలు, భజనలు నిర్వహించారు. కార్యక్రమాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాలలో కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జంతు హక్కు అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర - పాలకోడేరు : శనివారం పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామంలో సత్యం పబ్లిక్ స్కూల్ నందు మండల పశు వైద్యాధికారి డాక్టర్ హేమ ఆధ్వర్యంలో జంతు హక్కు అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవులు పంచుకునే సామూహిక వారసత్వం, ప్రతి ఒక్కరికి సహజీవనం అభివృద్ధి చెందే హక్కు ఉంటుందని, జంతువులను కూడా గౌరవంగా పరిగణించి వాటి ప్రాథమిక హక్కులు అందరూ గుర్తుంచుకోవాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు. జంతువుల నుండి లభ్యమయ్యే ఉత్పత్తులు, వాటి కారణంగా కలిగే జంతు సంపద మానవ ఆరోగ్యంతో ఉన్న అనుసంధానం గురించి వివరించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది శ్రీమతిజయలక్ష్మి, పోతురాజు, శివన్నారాయణ మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

విశాలాంధ్ర - భీమవరం : వర్క్ షాప్ లో అధ్యయనం చేసిన అంశాలను ఆచరణలో వాస్తవ రూపంలోకి తీసుకు రాగలిగితే మంచి ఫలితాలు వస్తాయని తమిళనాడులోని త్యాగరాజర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆర్ అండ్ డి డిన్ డాక్టర్ ఎస్.భాస్కర్ అన్నారు. ఎఫెక్టివ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్ అనే అంశంపై మూడు రోజులు పాటు ఎస్ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వర్క్ షాప్ శనివారం ముగిసింది. ఐక్యూ ఏసీ డీన్ వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రాజేష్ అధ్యక్షతన డాక్టర్ ఎస్ భాస్కర్ అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా నూతన అంశాలు అధ్యాపకులకు బోధించిన డాక్టర్ ఎస్ భాస్కర్ ను కళాశాల తరుపున ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్విరామంగా జరిగిన వర్క్ షాప్‌లో అధ్యాపకులు పూర్తిస్థాయిలో పాల్గొనటం వలన భవిష్యత్తులో కళాశాలలో మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్స్, డీన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగమణికి రూ.3500 ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో దిప్పకాయల పాడు గ్రామానికి చెందిన యాతం నాగమణి బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతూ ఇంటి వద్దనే ఉండి చికిత్స పొందుతున్న ఆమెకు కొయ్యలగూడెం మానవతా సంస్థ సభ్యులు 3500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు బొమ్మ మోహన్ రావు, మందపాటి. రామకృష్ణ, ముప్పనపల్లి. వెంకటేశ్వరరావు, గిద్దె. మోహన్ రావు, తిగిరిపల్లి. చంటి, కాళింగి. సత్యనారాయణ, ముప్పిడి. వెంకట్రావు, ఏ.వి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విజ్ఞానం పెంచడానికి వర్క్‌షాప్ దోహదం

విశాలాంధ్ర - ఏలూరు : చట్టాలపై న్యాయ మూర్తులకు విజ్ఞానాన్ని మరింత పెంచడానికి న్యాయ అధికారుల వర్క్ షాపులు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సి.పురుషోత్తమ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని న్యాయమూర్తులకు చట్టాలకు సంబంధించిన వివిధ అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి, పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటీ జడ్జి బి.కృష్ణమోహన్, రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ జస్టిస్ ఎవి శేషసాయి ఆధ్వర్యంలో న్యాయ అధికారుల వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి శ్రీ జస్టిస్ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ న్యాయ అధికారులకు ప్రామిసరినోట్ దావాలలో అమలు, పిటీషన్(ఈపి)పైన చట్టాలపై స్థూలమైన, విధాన పరమైన ఎప్పటికప్పుడు అవసరమని భావించే ఇతర అంశాలపైన న్యాయ విజ్ఞానంతో సన్నద్ధం చేయడానికి వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్ నందు రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ న్యాయమూర్తి, ఎపిఎటి మాజీ చైర్మన్ వై.వి. రామకృష్ణ పాల్గొని ఎగ్జిబిషన్ ఆఫ్ డిగ్రీ ఫర్ ఎవిక్షన్ అండ్ డెలివరీ, డిటర్మినేషన్ అనే చట్టాలు ఎప్పటికప్పుడు మారుతున్న సవరణలపైన అవగాహన సదస్సులో న్యాయమూర్తులకు వివరించడం జరిగింది. తొలుత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ అధికారుల వర్క్ షాప్ కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ కు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్, ఏలూరు ఆర్డివో ఎన్ ఎస్ కె ఖాజావలి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ మూర్తులు, ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ. విజయకుమార్, న్యాయవాదులు తదితరులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ వర్క్ షాప్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సమీక్ష : డీపీఓ

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లా పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలి అన్నారు. ఓ.హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టెయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. ఏగ్రామంలో చూసిన రోడ్లు వెంబడి చెత్త డంపింగ్ యార్డును తల్పిస్తుందని పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ కొరవడిందన్నారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డీ ఏఏ ప్రాంతాల్లో చెత్త పోగు పడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టక పోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ. హెచ్.ఆర్. ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా కాంపెయిన్ నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని. ప్రత్యేక ప్రణాళిక ద్వారా డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు డయేరియా భారిన పడితే బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయితే సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, శుద్ధమైన త్రాగునీరు తదితర అంశాలలో పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ, విద్యా శాఖ సంయుక్త, వైద్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో తయారు చేసినందున త్వరలో కార్యాచరణ చేపట్టడం జరిగితుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సందర్శించి ఏమైనా డయోరియా కేసులు నమోదు అయితే డేటాను పరిశీలించి వెంటనే చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డి..యల్.పి.ఓలు చంద్రశేఖర్, రాజావుల్లా, విస్తరణ అధికారి సరళ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పూడికతీత పనులు

విశాలాంధ్ర - కాకినాడ : మండలంలోని పెనుగుదురు కెఎంజి కెనాల్ పాతర్లగడ్డ కర్రవంతెన, గొర్రిపూడి. కరపలో వెంకటప్పయ్య మురికి కాలువలో కరప, జడ్ భావారం, కోరుపల్లి, పేపకాయల పాలెం, పాతర్లగడ్డ, పెనుగుదురు గొర్రిపూడి గ్రామాలలో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ తన సొంత ఖర్చులతో పూడికతీత పనులకు ప్రారంభించి నాలుగు రోజు కొనసాగుతున్నది. ఇప్పటి వరకు ఏ మండలంలోని ఏ రాజకీయ నాయకుడు తన సొంత ఖర్చులతో చేయలేని పనిని నానాజీ ఈ కాలువలు పని చేయించడంపై మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు తొలకరి పంట పండించుకునేందుకు నారుమడులు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. అధిక వర్షాలు కురిసిన నారుమడులో నీరు కిందకు దిగేందుకు వీలుగా డ్రైన్లలోని పూడికతీతలు తీయించడంతో రైతులు ధైర్యంగా నారుమడులకు సిద్ధపడుతున్నారు. వెంకటప్ప డ్రైను 7 కిలోమీటర్ల పొడవు ఉండడంతో పనులు ఇంకా కొనసాగుతున్నాయి. పూడిక తీత పనులు జరిగే పరిధిలోని రైతులు, కరప మండల జనసేన నాయకులు బండారు ప్రసాద్, గంట నాని బాబు, సైనవరాపు భవానీ శంకర్, పేపకాయల అంజి, హరనాథ్, మల్లిబాబు జనసైని కులు, తెలుగుదేశం నాయకులు, మాజీ నీటిసంగ అధ్యక్షులు తదితరులు పనులను పరివేక్షిస్తున్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డెస్క్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో వాసవి క్లబ్ ఎస్ఎస్ఎస్ విజయం వారి ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారికి ఆదేశానుసారం డాన్ టు డెస్క్ కార్యక్రమంలొ భాగంగా ముందుగా ఆత్రేయపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఇంటర్నేషనల్ నుంచి డిఎడబ్ల్యుఎన్ టు డియుఎస్‌కె కార్యక్రమానికి వచ్చిన అతిథులచే ప్రత్యేక పూజా, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 1. ఐదుగురు వృద్ధులకు చేతి కర్రలు, 2. 40 మంది పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ కిట్టులు పంచిపెట్టుట, 3. గ్రామ పంచాయతీ స్వీపరకు సేవలకు గుర్తింపుగా (ఐదు మాస్కులు ఒక టవలు) వితరణ, 4. పదిమంది నూతన సభ్యలను చేర్చుట, 5. నేత్ర, అవయవ దానం సంబంధిత వాగ్దాన పత్రాన్ని పూర్తి చేయుట, 6. శ్రీ వల్లి దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయం దేవాలయానికి సీలింగ్ ఫ్యాన్ మరియు భక్తుల సౌకర్యార్థం సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గుడపాటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఐపీసీ ఆఫీసర్ యండమూరి సీతా మహాలక్ష్మి, ఆర్సి చంద్రగుప్త, జోన్ చైర్ పర్సన్ పేరూరి నాగేశ్వరరావు, అధ్యక్షులు పట్నాల నాగరాజు, కార్యదర్శి వెచ్చ నాగ వెంకట సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీకాకుళపు సత్యనారాయణ, యలమర్తి నాగబాబు, చిట్టూరి రామారావు, వెచ్చా గోపాలం, వెంకన్నబాబు గోపాలకృష్ణమూర్తి, మనికంఠ తదితర సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా వస్త్ర ప్రదాత శ్రీ దేవల మహర్షి జయంతి

విశాలాంధ్ర - ఆత్రేయపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శివకేశవ ఆలయాల మధ్యలో గల కాశి అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయంలో ఘనంగా వస్త్ర ప్రదాత శ్రీ దేవల మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత లండన్ డాక్టర్ మోహిత్ సౌజన్యంతో ర్యాలి సందర్శకులకు ఉచిత అల్పాహారాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఆత్రేయపురం రావులపాలెం మండలాలలో గుడారాలలో నివసిస్తున్న పేదలకు వస్త్ర దానం చేశారు. కార్యక్రమంలో శ్యామ్ జాదుగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా చండీహోమం

విశాలాంధ్ర - ఐ పోలవరం : జేష్ట మాసం పౌర్ణమి మహపర్వదినం పురస్కరించుకుని మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం చండీహోమం ఘనంగా నిర్వహించారు. అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత గణ పతి పూజ, మండపారాదన అనంతరం చండిహోమం, పూర్ణాహుతి కార్యక్రమం జరిపారు. ప్రతి నెలా పౌర్ణమి తిధికి భక్తుల గోత్రనామా లతో దేవస్థానం తరపున చండి హోమం నిర్వహిస్తారు. 109 మంది భక్తులు చండి హోమంలో పాల్గొన్నారు. ఏర్పాట్లు కార్యనిర్వహణా ధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ పర్య వేక్షిం చారు. కార్యక్రమంలో ఆకొండి కిరణ్, అధికసంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. నిత్య, మాస, వార్షిక పూజలు కోసం http://www. sriveeres waraswamytemple.com, aptemples. ap.gov.in సంప్రదించాలని సూచించారు.

శ్రీపానకాల రాయ క్లబ్ చే పుస్తకాల వితరణ

విశాలాంధ్ర - పాలకొల్లు : విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీపానకాల రాయ రామ మోహన్ క్లబ్ అధ్యక్షులు గాదె వి.వి సత్యనారాయణ అన్నారు. శనివారం పెదగరువు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీల నందు విద్యను అభ్యసిస్తున్న 44 మంది విద్యార్థులకు, క్లబ్ అధ్యక్షులు గాదె వి.వి సత్యనారాయణ, కోశాధికారి చోడిశెట్టి జ్ఞానశంకర్‌ల చేతుల మీదుగా నోట్ పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థులు ఈ పుస్తకాలను చక్కగా వినియోగించుకొని, బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిల్లా సురేష్ బాబు, ఉత్తమ ఉపాధ్యాయులు హెచ్ఎం రాయపూడి భవానీ శంకర ప్రసాద్, పంపన లక్ష్మీనారాయణ, అంగన్వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు.

పెంట్లమ్మ అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

విశాలాంధ్ర - పెంటపాడు : మండలంలో కస్పా పెంటపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రతినెల నిర్వహిస్తున్నటువంటి పౌర్ణమి అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఏరువాక పౌర్ణమి సందర్భంగా శనివారం కస్పా పెంటపాడు గ్రామ వాస్తవ్యులు ఆదిరెడ్డి సన్యాసిరావు కుమారుడు ఆదిరెడ్డి ఎర్రన్న, కోడలు వెంకట నరసమ్మల కుమార్తె, సౌమ్య చందన పుట్టినరోజు సందర్భంగా ఈనెల అన్న సమారాధనకి అయ్యే ఖర్చు అనగా రూ.50,116లను విరాళంగా ఇవ్వడం జరిగింది. కస్పా పెంటపాడు గ్రామ వాస్తవ్యులు ముత్యాల శ్రీరామదుర్గ సూర్య నారాయణ (పండు) పుట్టినరోజు సందర్భంగా రూ.5,116లు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి, పెంటపాడు మండలం తెదేపా అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గంధం సతీష్, పెంట్లమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ పంతం శేఖర్, కస్పా పెంటపాడు సర్పంచ్ పీతల సత్యనారాయణ,కస్పా పెంటపాడు మాజీ సర్పంచ్ అల్లాడి వెంకట్రావు, ఎరుబండి సతీష్, ఆదిరెడ్డి శివ, కంబాల కొండయ్య, నరాలశెట్టి చంద్రం, కాకి చిన్ని, మంచాల సత్తిబాబు, నరాలశెట్టి సంతోష్, ఆదిరెడ్డి సన్ని, అల్లాడి వెంకట్రావు, ఆదిరెడ్డి పద్మ శ్రీను, బండారు వెంకట్రావు, మల్లెల ప్రసాద్, చోటగిరి ఉమా, ఇమ్మంది లక్ష్మయ్య, జొన్నాడ దుర్గ, పెంట్లమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు,పెద్దలు, ఇంటి గ్రామాల భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

యువతకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - ఏలూరు : జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డి.యల్.టి.సి సహాయ సంచాలకులు ఎస్. ఉగాది రవి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన క్రింద "ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్" కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేదీ ఈనెల 28 అన్నారు. వివరాలకు ఈ నెంబరుకు 9493482414. సంప్రదించవచ్చన్నారు.

జాబ్ మేళాలో 12 మంది విద్యార్థులు ఎంపిక

కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి

విశాలాంధ్ర - గణపవరం : గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జాబ్ మేళాలో 12 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి తెలిపారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణపురంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. గణపవరం డిగ్రీ కళాశాల నుండి 18 మంది ఈ ఉద్యోగాలకు మహిళలు హాజరు కాగా ఇందులో 12 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు సెలెక్ట్ కావడం జరిగిందని ఆమె తెలిపారు. అపోలో ఫార్మసీకి ఐదు మంది విద్యార్థులు ముత్తూట్ ఫైనాన్స్ ఈ విద్యార్థులు కూడా డిగ్రీ కళాశాలకు చెందిన ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ జి.వెంకటరమణ విద్యార్థులను ప్రోత్సహించి ఉద్యోగమేళాకు తీసుకు వెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు.

టైలర్స్ సంఘానికి రూ.50 వేలు అందజేత

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెలుగుదేశం పార్టీ కోయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు జేష్ఠ. రామకృష్ణారావు కుమారుడు పుట్టినరోజు సందర్భంగా కొయ్యలగూడెం శ్రీ విలియం హెూం గణపతిరామ టైలర్స్ అసోసియేషన్ సంఘం వారికి 50 వేల రూపాయలు నగదు ను రామకృష్ణారావు అందజేశారు. ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన టైలర్స్ డే రోజున ముఖ్య అతిథిగా హాజరైన రామకృష్ణారావు టైలర్ల స్థితిగతులను తెలుసుకొని వారి అభివృద్ధికి టైలర్‌ల సంఘానికి 50వేల రూపాయలు అందజేస్తానని తెలపడం జరిగింది. రామకృష్ణారావు కుమారుడు శ్రీరామ్ పుట్టినరోజు సందర్భంగా ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న వినాయకుని ఆలయం వద్ద టైలర్ల సంఘ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం రామకృష్ణారావు తనయుడు పుట్టినరోజు కానుకగా 50 వేల రూపాయల చెక్కు ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి చేతుల మీదుగా టైలర్ సంఘ అధ్యక్షుడు తాడిగడప ఆంజనేయరాజుకు, టైలర్ సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టా సూర్యచంద్రం, ముప్పిడి.చిన్నబాబు, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, కొత్త రమ, చెప్పుల మధుబాబు, టైలర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జూన్ 24 నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక



విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జూన్ 24 సోమవారం నుంచి "ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక " ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహిస్తున్న స్పందన స్థానంలో " పి జి అర్ ఎస్ " ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం అర్జీలను స్వీకరించ నున్నట్లు ఆమె తెలిపారు. "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (%ూ+=ూ%)" అనేది సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్‌లైన్, ఇది పౌరులు తమ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేయడానికి అనుమతిస్తుందని, పౌరులు 1902 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చునని కలెక్టరు తెలియ చేశారు. ఇందులో వ్యక్తిగత లేదా గృహ-స్థాయి ఫిర్యాదులను నమోదు చేయండి, నమోదిత ఫిర్యాదు యొక్క స్థితి గతులు తెలుసుకోవడం, ప్రభుత్వ సేవలు, పథకాల వివరాలు గురించి ఆరా తీయండి వంటి అంశాలను పోర్టల్ లో అనుసంధానం చేయను న్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ నందు, అదేవిధంగా డివిజన్, మునిసిపల్, మండల స్థాయి లో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు ఆమె తెలియ చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో కలెక్టరు, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయి లో కమిషనర్లు, మండల స్థాయి సంబంధిత అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరిస్తారని మాధవీలత తెలిపారు.జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రెవెన్యూ, మునిసిపల్, మండల కేంద్రంలో అర్జీలు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఉదయం 10 గంటల నుంచి మ.1.00 గంట వరకు అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే అధికారులకి మీ అర్జీలను అందచేయాలని ఆమె పేర్కొన్నారు.

ఉన్నత చదువులకు పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

విశాలాంధ్ర - గండేపల్లి : జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో 2023, 2024 విద్యా సంవత్సరం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీ క్షల్లో 592 మార్కులతో కాకినాడ జిల్లాలో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన బి జ్యోతిక దేవి ఉన్నత విద్యను అభ్యసించేందుకు 2001, 2002 పూర్వ విద్యార్థిని విద్యార్థులు 53,500 రూపాయలు బహుమతిగా అంద జేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సభ్యులు రుచి హెూటల్ నాగేంద్ర మాట్లాడుతూ 2021, 2002 విద్యా సంవత్సరంలో మాతోపాటు చదువుకున్న అపూర్వ రమ్య భర్త చనిపోయి తన కుమార్తె జ్యోతిక దేవిని చక్కగా చదివిస్తూ ఈరోజు జిల్లాలో ద్వితీయ స్థానంలో మార్కులు సాధించడం తనతో చదువు కున్న మా పూర్వ విద్యార్థులందరికీ ఎంతో ఆనందంగా ఉందని ఈ రోజు మాకు చదువులు నేర్పిన అప్పటి పిటి మాస్టర్ అయినటువంటి టీపీఎస్ రంగా ఇప్పుడు జగ్గంపేట హై స్కూల్‌కు ప్రధానోపాధ్యాయులుగా ఉండడం నా అదృష్టమని ఈరోజు ఆయన చేతుల మీదుగా ఈ యొక్క సహాయం అందించడం మా విద్యార్థులందరి తరపున వారికి ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నామని అన్నారు. మెట్ట ప్రాంతంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత చదువులు చదువుకోడానికి ఆర్థిక స్తోమత లేని వారికి నా వంతు సహాయం అందిస్తామని నాగేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో 2001, 2002 పదో తరగతి పూర్వ విద్యార్థులు హై స్కూల్ ఉపాధ్యాయులు ఆఫీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్య స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ సూరంపాలెంలో చదు వుతున్న ఎంబిఎ, ఐఎంబిఎ విద్యార్థులు 22న శనివారం రోజున ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శ్రీరామదాసు పేపర్ బోర్డు జెగురు పాడు, శ్రీచక్ర ఆయిల్ అండ్ ఎక్స్‌ట్రాక్షన్ ప్రైవేట్ లిమిటెడ్, అనపర్తిని రెండు వందల మంది విద్యార్థులు, ఆరుగురు ప్రొఫెసర్ సహకారంతో విద్య బోధనలో భాగంగా సందర్శించారు. ఈ ప్రోగ్రాంను డైరెక్టర్ డాక్టర్ సుగుణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ విజయభార్గవి, విభాగాధిపతి గోవర్ధ నరెడ్డి పాల్గొనుటకు సహకరించారు. ఈ విద్యార్థులకు విజ్ఞానం పరిశో ధన భాగంగా ఈ పారిశ్రామిక సందర్శనలు ఉంటాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

సిబ్బందికి గూగుల్ మీట్ నిర్వహణ

విశాలాంధ్ర - పెరవలి : ఎంపీడీఓ హిమమహేశ్వరి సచివా లయ పంచాయితీ వైద్య సిబ్బందికి గూగుల్ మీట్ శనివారం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి గ్రామంలో సక్రమంగా మంచినీటి నిర్వ హణ చేయాలన్నారు. ఓహెచ్ఎస్ఆర్ (ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్) తరచూ శుభ్రం చేయలని రిజిస్టర్లన్నీ ఎప్పటి కప్పుడు విధిగా మెయింటైన్ చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ లందరూ మీ మీ గ్రామాల్లో ప్రతి అంగన్వాడి సెంటర్లో వాటర్ టెస్ట్ చేయాల న్నారు. ఏఎన్ఎం లందరూ ఇంటింటికి తిరిగి ప్రజలలో డయేరి యా పై అవగాహన పెంచాలని సూచించారు.ఈమీట్ అనంతరం పలు గ్రామాలలో అంగన్వాడీ పాఠశాలల వద్ద తాగు నీటిని సిబ్బంది పరిశీలించారు.

నన్నయ ఆచార్యులకు 'రూస' ప్రాజెక్టులు

- అభినందించిన వీసీ ఆచార్య కె.పద్మరాజు

విశాలాంధ్ర - రాజానగరం : తమ వర్సిటీ ఆచార్యులకు రాష్ట్రీయ ఉచ్చ తర్ శిక్షా అభియాన్ (రూస)ద్వారా ప్రాజెక్టులు మంజూరు అవ్వడం అభినం దనీయమనీ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు.మండలంలోని స్థానిక విలేకరులకు పత్రిక ప్రకటనను శనివారం విడుదల చేశారు. ఈ సంద ర్భంగా విసి మాట్లాడుతూ యూనివర్సిటీలో ఆచార్యులకు ప్రాజెక్టు పత్రాలు విసి అందజేసి అభినందించారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఆంగ్ల విభాగానికి చెందిన ఆచార్య కె.శ్రీరమేష్, డాక్టర్.ఎస్.సజన రాజ్ లకు సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల లోని ఆచార్య వై.శ్రీనివాస రావు, ఆచార్య కెవి. స్వామి, ఆచార్య డి.కళ్యాణి, డాక్టర్ కె.నూకరత్నం, డాక్టర్.ఎ.మట్టారెడ్డి, డాక్టర్ పి.విజయ నిర్మల లకు ప్రాజెక్టులు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నిధులతో నిర్వహించే ఈ ప్రాజెక్టులను సమర్థవం తంగా పూర్తి చేసి నూతన విషయాలను సమాజానికి అందించాలని ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్స్ కు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

వేలరూపాయలు వసూలు చేస్తున్న డ్వాక్రా యానిమీటర్లు

విశాలాంధ్ర - పెరవలి : ప్రస్తుత పరిస్థితులలో మహిళలు అన్ని రంగాలలో ఎంతగానో ముందుకు కొనసాగుతున్నారు అనడంలో ఏమాత్రం సందేహం లేదు. మహి ళల ఆర్థిక అభివృద్ధి కుటుంబ అవసరాల కొరకు డ్వాక్రా అనేది ఎంతగానో ఉపయోగ పడుతుంది అనడంలోనూ ఏమాత్రం సందే హం లేదు. మహిళల అవసరాలను అలు సుగా తీసుకున్న కొందరు డ్వాక్రా యాని మీటర్లు డ్వాక్రా మహిళల నుండి బారీగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు మండలంలో జోరుగానే వినిపిస్తు న్నాయి. పెరవలి మండలంలొ 18 గ్రామపంచాయితీలు ఉన్నాయి.వీటిలో 53 గ్రామ సంఘాలకు గాను 1877 పొదుపు సంఘాలు గలవు.ఒక్కో సంఘానికి సుమారు 10 మంది మహిళా సభ్యులు ఉంటారు ఆరకంగా మండలంలో సుమా రు 19 వేల మంది మహిళలు డ్వాక్రా సంఘాలలో ఉన్నారు.ఈసంఘాల ద్వారా మహిళలు రుణాలను పొందాలంటే యానిమీటర్లకు వేల రూపాయలు ఇవ్వక తప్పడం లేదని కొందరు డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికా రులు ఈవిషయంపై పరిశీలన జరిపి డబ్బుల వసూళ్లను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.ఈవిషయం పై ఎపియం నాగరాజును వివరణ కోరగా ఈవిషయంపై కాగితం రూపంగా ఎవరు పిర్యాదు చేయలేదన్నారు కాని కొన్ని సందర్భాలలో మహిళలు మాట పూర్వకంగా తెలిపారన్నారు.ఈవిషయంపై యానిమీటర్లకు సమావేశం నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

రామోజీరావుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - సీతానగరం: రామోజీ రావుకు ఘన నివాళు లు అర్పించారు. మం డలంలోని రఘుదేవ పురం గ్రామ పంచా యతీ పరిధిలో శని వారం ఉషా కిరణ్ అధినేత ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు రామోజీరావు మృతి పై గ్రామ టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయుడు, ఈనాడు, ఈటివి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలను ప్రారంభించి అనేక విప్లవత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజలకు అనేక విధాలుగా మేలు చేశారు అని కొనియాడారు. అనునిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళ ప్రాణాలు కాపాడిన ఎస్సై

విశాలాంధ్ర - గోపాలపురం : కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక మహిళ పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వేళ్ల చింతలగూడెం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వేల చింతల గూడెం గ్రామానికి చెందిన లక్ష్మి కుటుంబ కలహాల వల్ల వివాహిత మహిళ లక్ష్మి పురు గుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.ఇది గమనించిన పెద్ద కూతురు స్కూల్లో చదువుతున్న చిన్న కూతురు వద్దకు వెళ్లి అమ్మ పురుగుల మందు తాగింది అని బోరున ఏడ్వసాగింది. స్థానిక స్కూల్లో ఐదో తరగతి చదువుతున్న చిన్నపిల్ల అమ్మను కాపాడుకోవాలని గోపాలపురం పోలీస్ స్టేషన్ వద్దకు పరుగు పరుగున వచ్చి బోరున విలపించింది.వెంటనే స్పందించిన ఎస్ఎస్ సతీష్ కుమార్ తన సిబ్బంది అయిన బషీర్, రవి, బాల కుమారి సహాయంతో వెంటనే స్టేషన్ వెహికల్తో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే ఆమెను గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వచ్చారు. అప్పటికే హాస్పిటల్లో విధులు ఉన్న సిబ్బంది వెంటనే స్పందించి చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బిఆర్ అంబేద్కర్ గురుకుల దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - గోపాలపురం : తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలు (బాలురు, బాలికలు) యందు వివిధ తరగతులలో ఖాళీలను భర్తీ చేసేందుకు డి సి ఓ కార్యాలయం నుండి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ టి. ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి ఉమాదేవి మాట్లాడుతూ వివిధ తరగతులలో అనగా 6,7,8,9 తరగతులలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈనెల 25వ తేదీ లోగా తమ దరఖాస్తులను ఆయా పాఠశాలలలో గాని మీసేవ కేంద్రాల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏ పాఠశాలలో చేరాలి అనుకుంటున్నారో ఆ పాఠశాలలోనే దరఖాస్తు చేసుకొని అక్కడే ఈనెల 27 తేదీన నిర్వహించే పరీక్షకు హాజరుకావాలని సూచించారు. తరగతులు వారి ఖాళీల కొరకు పూర్తి వివరాల కొరకు సంబంధిత ప్రాంతాలలోని ఆశ్రమ పాఠశాలలకు వెళ్లి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

బడి ఈడు చిన్నారులు బడిలోనే ఉండాలి

విశాలాంధ్ర - ఆలమూరు : బడిఈడు చిన్నారులు బడిలోనే ఉండాలని, అది చిన్నారుల హక్కు అని జిల్లా నోడల్ అధికారి డి రమేష్ బాబు, సమగ్ర శిక్షా ఏఎంవో పి రాంబాబు అన్నారు. వారి అధ్యక్షతన ఎంపీడీవో మేరీ రోజ్,విద్యాశాఖ అధికారులు పి షాలెంరాజు, పీవీ సుబ్బరాజుల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన ఆలమూరు విద్యాశాఖ కార్యాలయం నందు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా బడిబయట చిన్నారులను గుర్తించేందుకు ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటీలు,పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ 6-14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారి బడిలోనే ఉండాలని, బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించి తిరిగి వారిని బడిలోనే చేర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకో వాలని, జూలై 12వ తేదీలోగా సర్వేను సీఆర్ఎంటీలు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు నిర్వహించాల్సి ఉందన్నారు. సర్వేను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలన్నారు. సర్వే నిర్వహించే తీరుతెన్నులను ఆల్టర్నేటివ్ స్కూల్స్ కోఆర్డినేటర్ రమేష్‌బాబు వివరించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి నేను బడికి పోతా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ వి నాగేశ్వరి, సీఆర్ఎంటీలు పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, గంటి శ్రీను, అడపా వెంకటజ్యోతి, యడ్ల అపర్ణ,మేరికుమారి, మండలంలోని పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా జనసేన

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఇటీవల అకాలంగా మృతి చెందిన కుటుంబాన్ని జనసేన నాయకులు శనివారం పరామర్శించారు. ఉప్పాడ పంచాయతీ పరిధిలో ఉన్న జగ్గరాజుపేటకు చెందిన చొక్కా కాశి ఇటీవల మృతిచెందగా గంట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబ సభ్యులను జనసేన నాయకులు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం తో పాటు బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంక కొండబాబు, వి ధన బాబు, సూరాడ నాగేశ్వరరావు, మల్లె అన్నవరం, మైలపల్లి రాజు, రవి, శ్రీను, బాబి, నగేష్, పెద్దకాపు శ్రీను, మడద రవి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మను దర్శించుకున్నజ్యోతుల నవీన్

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ విజయ వాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం జరుగు తున్న తరుణంలో తన తండ్రి జగ్గంపేట నియోజకవర్గం జ్యోతుల నెహ్రూ నాల్గవసారి శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న శుభ తరుణంలో ఆఅమ్మవారి కరుణాకటాక్షాలు ఆయన పైన మా నియోజక వర్గం పైన కాకినాడ జిల్లా పైన ఉండాలని కోరుకున్నానని అన్నారు. ఆయన వెంట జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తామరాడ మాజీ సర్పంచ్ అనుకుల శ్రీకాంత్ అన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - రాజోలు : మండలం లోని చింతపల్లి అంగ న్వాడీ కేంద్రంలో శని వారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వ హించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మట్టా ప్రసన్న కుమారి సురేష్, వైఎస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సీడీపిఓ వైడికె రమాదేవి మాట్లాడుతూ బాలల సంరక్షణ చట్టాలు పటిష్టంగా అమలు చేస్తున్నా మని అన్నారు. వారికి పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకుం టున్నామని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో శిక్షణ పొందిన ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలును ప్రభుత్వ పాఠశాలల్లో చూపిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు బాల త్రిపుర సుందరి, ప్రసన్న రాణి, అంగన్వాడీ కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు

విశాలాంధ్ర-అవనిగడ్డ : నూతన విద్యా సంవత్సరానికి సంబం ధించి పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు బస్‌పాస్‌లు అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో ఇస్తున్నట్టు డిపో మేనేజర్ కె హను మంతు రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు 10 వ తరగతి వరకు, బాలురకు 12 సంవత్సరాల వయస్సు వరకు ఉచిత బస్‌పాస్‌లు విద్యార్థుల నివేశిన స్థలం నుండి పాఠశాలకు (20 కి.మీ దూరం వరకు) ఉచిత పాస్‌లను తీసుకునేందుకు సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు రెండు తీసుకుని డిపోలో 50 రూ॥ రుసుము చెల్లించి ఈ పాస్‌లు ఏప్రిల్ 30 ,2025 వరకు ఉపయోగపడే విధంగా తీసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

గోవింద నామాలతో మార్మోగిన కోనసీమ తిరుమల

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామివారి క్షేత్రం గోవింద నామాలతో మార్మోగింది. శనివారం కావడంతో ఏడువారాల మొక్కలు చెల్లించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వేలాదిగా భక్తులు కాలినడకన తరలివచ్చారు, ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి చందన స్వరూపుడైన స్వామిని దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరుకుని ఆలయ ప్రకార మండపంలో సేద తీరుతున్నారు. శనివారం తెల్లవారు జామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కుబడులు చెల్లించుకునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పిం చుకుని సంప్రదాయ వస్త్రధారణలతో స్వామివారి ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రతిక్ష ణాలు నిర్వహిస్తూ గోవిందా నామస్వారాలతో ఆలయమంతా మారుమోగింది. స్వామి వారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హెూమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ, మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువారాల నోము నోసుకొనే భక్తులు చందన వెంకటేశ్వరస్వామి నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న దాన ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో చిన్నారులతో వెంకటేశ్వర స్వామి చరిత్ర గానంతో నృత్య ప్రదర్శన భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ బి కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం ఒక రోజే ప్రత్యేక దర్శనం ద్వారా రూ.24,22,484/- అన్నదాన ప్రసాదం ద్వారా స్వామి సేవా రూ.2,08,623/- లడ్డువిక్రయం ద్వారా రూ.6,89,355/-, ఆన్లైన్ ద్వారా రూ.1,37,266/- భక్తుల విరాళం ద్వారా రూ.55,442/- సేవలు వల్ల ఆదాయం రూ.24,450/- మొత్తం రూ.35,37,620- మధ్యాహ్నం మూడు గంటల వరకు వచ్చిన ఆదాయమని ఆలయ కార్యనిర్వహణ అధికారి బి కిషోర్ కుమార్ తెలిపారు. ఆలయం వద్ద శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఆత్రేయపురం ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : అన్నవరం శ్రీ సత్యదేవుడు తన కలలో కనిపించి నీ వివాహ సమయంలో భోజనాలు పెట్టినట్లుగా నా కళ్యాణ మహెూత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయాలని ఆజ్ఞాపించారని, అప్పటి నుండి స్వయంగా అన్నవరం దేవస్థానం నుండే అన్న ప్రసాదం తెచ్చి భక్తులకు వితరణ చేస్తున్నామని సత్య దీక్ష ప్రచారకులు నల్లమిల్లి కృష్ణబాబు అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి విలీన దేవాలయమైన ఏలేశ్వరంలో అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి 5 రోజుల కళ్యాణ మహెూత్సవంలో భాగంగా స్వామివారి కళ్యాణం, గ్రామోత్సవం, పుష్పోత్సవం, సదస్య మహెూత్సవం మొదలగు కార్యక్రమాలు ఆలయ ఈవో కె రామచంద్ర మోహన్, ఆలయ చైర్మన్ ఐవి రోహిత్ ఆధీనంలో కన్నుల పండుగగా జరిగినాయని ఆలయ అర్చకులు పొన్నూరు సత్యనారా యణాచార్యులు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సత్యదీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు, 14వ వార్డు కౌన్సిలర్ మూది నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా స్వామివారి కృపా కటాక్షాలతో ప్రతి సంవత్సరం సుమారు 1000మందికి పైగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో మాట్లాడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలివెల శ్రీనివాస్, అలమండ దుర్గాప్రసాద్ అధిక సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు.

మధుస్ పూర్తి శాఖాహార రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - కాకినాడ : ప్రశాంత వాతావరణంలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న కాకినాడలో మధు పూర్తి శాఖహార డైనింగ్ రెస్టారెంట్‌ను మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, భారత్ క్రికెటర్ కే భరత్‌తో కలిసి శనివారం ఉదయం ప్రారంభించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గంగరాజు మాట్లాడుతూ కాకినాడ పారిశ్రామిక వాడగా అంతకంతకు అభివృద్ధి చెందుతుందని సాంప్రదాయ రుచులను పూర్తి శాఖహార రుచులతో అందించడానికి మధుస్ కేఫ్ వ్యవస్థాపకుడు దేవ్ మధు వీరేష్ కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే మధు వీరేష్ ప్రారంభించిన మధు స్కేఫ్‌ను కాకినాడ ప్రజలు ఆదరించారని అదే స్థాయిలో పూర్తి శాఖహార డైనింగ్ రెస్టారెంట్ ప్రజల మండలాలను పొందుతుందని మాజీ ఎంపీ గంగరాజు అన్నారు. శాకాహార ప్రియులకు ప్రత్యేకంగా సాంప్రదాయ, వారసత్వ రుచులను అందించడంలో మధు స్కేఫ్ ముందు వరుసలో ఉంటుందన్నారు. లోపల మధు శాకాహార రెస్టారెంట్ తీర్చిదిద్దిన విధానం చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు. కుటుంబంలోని ప్రతి సభ్యులకు ఈ రెస్టారెంట్ ఒక మంచి హాలిడే స్పాట్‌గా ఉంటుందని గంగరాజు తెలిపారు. కాకినాడ రూరల్ టిడిపి ఇంచార్జ్ పిల్లి సత్తిబాబు మాట్లాడుతూ అనతి కాలంలోనే మధుస్ కేఫ్ కాకినాడ జిల్లా ప్రజల మనలను పొంది మంచి అల్పాహారం అందిస్తుందని, నేటి నుంచి పూర్తి శాఖహార భోజనాన్ని నాణ్యతతో అందించడం చాలా మంచి విషయమన్నారు. పాయకరావుపేట జనసేన ఇన్చార్జ్ తోట నగేష్ మాట్లాడుతూ దేశంలో పెద్ద పెద్ద నగరాల్లో ఎంత నాణ్యతతో హైజెనిక్ టిఫిన్, శాఖహార భోజనాలు అందించబడతాయో అదే స్థాయిలో అదే క్వాలిటీ గల టిఫిన్లు, శాఖహార భోజనాలు కాకినాడ జిల్లా ప్రజలకు అందుబాటులో తేవడం దేవ్ మధు వీరేష్ గొప్ప విషయం అన్నారు.

వేట్ల పాలెంలో డయేరియా కలకలం...!

మహిళ మృతి, 36 కేసులు నమోదు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలోని జొన్నలదొడ్డి ప్రాంతంలో డయేరియా (అతిసార) వ్యాధి ప్రబల దంతో గ్రామానికి చెందిన కొమ్మోజు సత్యవేణి (43) మృతి చెందింది. ఈ అతిసార వ్యాధి ప్రభలడంతో ఇప్పటి వరకూ 36 మంది ప్రజలు ఆసుపత్రి పాల య్యారు. పరిస్థితి విషమించడంతో శనివారం గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా నర సింహ నాయక్, డిఎల్పివో టి అన్నామణి, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు), డిప్యూటీ డిఈవో తదితరులు గ్రామంలో పర్యటించి అతిసార ప్రభాలడానికి గల కారణాలను ఆరాతీ శారు. వివరాల్లోకి వెళితే వేట్లపాలెం గ్రామంలోని జొన్నలదొడ్డి ప్రాంతంలో ఈనెల 19వ తేదీనుంచి డయేరియా కేసులు నమోదవుతూ వస్తున్నాయి. వాం తులు విరోచనాలతో బాధపడుతున్న ప్రజ లను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తర లిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో స్థానికంగా డయేరియా భారిన పడిన ప్రజల సంఖ్య సుమారు 36 మం దికి చేరుకోవడంతో గ్రామంలోని ప్రజ లంతా ఆందోళన చెందుతున్నారు. అయితే శని వారం తెల్లవారు జామున డయేరియా బాధపడు తున్న కొమ్మోజు సత్యవేణి మృతి చెండటంతో అధి కారులు అప్రమత్తమయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య అధి కారితో పాటు డిఎల్పివో, డిప్యూటీ డిఈవో గ్రామానికి చేరుకొని ప్రజలకు వైద్య సేవలు, గ్రామలో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ముమ్మరం చేశారు. ఇంటింటికి ప్రత్యేక వైద్య బృందలను పంపి ప్రజల ఆరోగ్య పరిస్థితులను నమోదు చేసుకునే కార్యక్రమం చేపట్టారు.

పట్టించుకునే నాదుడే ఉండటం లేదు : గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అత్సవ్యాస్తంగా ఉన్నా, పారిశుధ్య సమస్య విపరీతమవుతున్నా పట్టించుకునే నాదుడే ఉండటం లేదని గ్రామానికి చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. వాంతులు, విరోచనాలతో ఒకరు మరణిస్తే తప్ప అధికారులకు ఇక్కడి ప్రజలు గుర్తుకు రాలేదని మహిళలు ధ్వజమెత్తారు. అధికారుల నిర్లక్ష్యమే ప్రస్తుత పరిస్థితికి కారణమని వారు తీవ్రం గా ఆరోపించారు.

వైసీపీలో పంచాయితీ పాలన అస్తవ్యస్థం : తుమ్మల బాబు సామర్లకోట మండలంలో అతిపెద్ద పంచాయితీ అయిన వేట్లపాలెంలో వైసీపీ పాలనలో పంచాయతీ పాలన అస్తవ్యస్థంగా మారిందని జన సేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) విమర్శించారు. తాగునీరు, పారిశుధ్యం వంటి సేవల విషయంలో పూర్తి నిర్లక్ష్యం వహించడంతో ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నా రన్నారు. ప్రస్తుత గ్రామ ప్రజల పరిస్థితి పై ఎన్డిఏ కూటమి తరపున, జనసేన పార్టీ తరపున విచారిస్తున్నట్టు ఆయన చెప్పారు. పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సైతం పరిస్థితిపై అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం, గ్రామంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల విషయంలో ఎప్పటి కప్పుడు మాట్లాడుతున్నట్టు ఆయన చెప్పారు.గామంలో పరిస్థితి చక్కబడే వరకూ ఇక్కడే ఉండి ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించనున్నట్టు ఆయన చెప్పారు.

గ్రామంలో డయేరియా కంట్రోల్‌లోనే ఉంది : డిఎంహెచ్వో వేట్లపాలెం గ్రామంలో డయేరియా పరిస్థితి కంట్రోల్‌లోనే ఉన్నదని జిల్లా వైద్య శాఖధికారి డా నరసింహ నాయక్ చెప్పారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాధారణంగా వర్షాకాలంలో నీటి కాలుష్యం కారణంగా ప్రజలు వాంతులు, విరోచనాలు వంటి బలహీనతలకు లోనయ్యే అవకాశలున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణాలు తెలుసు కునేందుకు గ్రామంలో త్రాగునీటి సాంపిళ్ళు తీసుకున్నామన్నారు. అవి పరీక్షల నిమిత్తం పంపినందున రిపోర్టులు వస్తే కారణాలు తెలుస్తాయన్నారు. ఇంకా గ్రామంలో ప్రత్యేక బృందలతో ఇంటింటా సర్వే జరుపుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటున్నట్టు చెప్పారు. 24 గంటలపాటు ప్రత్యేక వైద్య బృందలను అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. ఎవ రికైనా వాంతులు, విరోచనాలు అవుతున్నా, కడుపునొప్పిగా ఉన్నా వెంటనే పిహె చ్‌సీకి రావాలన్నారు. అలాగే కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉండగా భూజించాలని, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకో వాలని, నిల్వ పదార్థాలు భిజించరాదనీ డిఎంహెచ్వో సూచించారు. డయేరియాతో మృతిచెందిన మహిళ షుగర్ వ్యాధితో ఉన్నందున బలహీనతకు లోనై మృతి చెం దినట్టు చెప్పారు. ప్రస్తుతం చికిత్స పందుతున్న వారి ఆరోగ్యం బాగానే ఉందని ప్రజలు ఆందోళనకు గురికావద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డయేరియా ప్రభలడం పై ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఉప సర్పంచి గోలి శ్రీరామ్, తెదేపా నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ గ్రామప్రజలకు దైర్యం చెప్పారు.